కొత్తగూడెంలో సీపీఐకి డిపాజిట్ కూడా రాదు

కాంగ్రెస్ కార్యకర్తలెవరూ ఆ పార్టీకి మద్దతు ఇవ్వరు

రెబల్‌గా నామినేషన్ వేస్తా : కాంగ్రెస్ నేత ఎడవల్లి

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ పాల్వంచ, నవంబర్ 7: కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐకి డిపాజిట్ కూడా రాదని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలెవరూ ఆ పార్టీకి మద్దతు ఇవ్వరని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కెట్ ఆశించిన ఎడవల్లి కృష్ణ అధిష్ఠానం తీరుతో భంగపడ్డారు. పొత్తులో భాగంగా ఆ స్థానాన్ని సీపీఐకి కేటాయించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పాల్వంచలోని తన స్వగృహంలో కార్యకర్తల మధ్య కంటతడి పెట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధినాయకత్వం ఇక్కడి కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని సీపీఐకి కేటాయించడం అన్యాయమని ధ్వజమెత్తారు. బీసీలకు రిజర్వు చేసిన కొత్తగూడెం సీటును ఇతరులకు కేటాయించడం దారుణమన్నారు. తాను ఐదేళ్ల నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేస్తుంటే పొత్తులో భాగంగా ఈ సీటును సీపీఐకి దుర్మార్గమైన చర్య అని అన్నారు. తనని బలిపశువును చేశారని మండిపడ్డారు. సీపీఐకి సీటు ఇవ్వడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో మానసిక ఆందోళన మొదలైందని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వ్యక్తి 2009లో తన దయ వల్లనే స్వల్ప మెజార్టీతో గెలిచాడని, అదే 2014లో ఆయన పోటీ చేస్తే 17 వేల ఓట్ల కూడా సాధించలేక డిపాజిట్ కోల్పోయాడని, తాను ఇండిపెండెంట్‌గా 24 వేల ఓట్లు పొందానని అన్నారు. ఢిల్లీలో పెత్తనం చేసి సీటు సంపాదించుకున్న సీపీఐకి డిపాజిట్ కూడా రాకుండా చేస్తామని హెచ్చరించారు. బీసీలకు ఈ టిక్కెట్ ఇవ్వకపోతే ఈ ఎన్నికల్లో బీసీలందరూ కలిసి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. అధినాయకత్వం పునరాలోచన చేయాలని కోరారు. తాను మాత్రం రెబల్ అభ్యర్థిగా భారీ సంఖ్యలో కార్యకర్తలతో వెళ్లి బుధవారం నామినేషన్ దాఖలు చేస్తానని స్పష్టం చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎడవల్లి కృష్ణ

బీఆర్ఎస్‌లోకి 'తాటి'..

కాంగ్రెస్‌లో అశ్వారావుపేటలో టికెట్ కోసం ప్రయత్నించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీని నమ్ముకున్న తనకు సీటు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. మధ్యలో వచ్చిన వారికి సీట్లు కట్టబెట్టడం దుర్మార్గమని అన్నారు. అందుకే తాను బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. దీంతో భద్రాద్రి జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగలినట్లయింది.

శ్రీచైతన్య ఆధ్వర్యంలో ర్యాలీ

చుంచుపల్లి, నవంబర్ 7 : ప్రతి నెలా జరిగే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం విద్యానగర్‌కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల ఆధ్వర్యంలో సేఫ్టీ ఆన్ రోడ్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఏజీఎం జయప్రకాష్, కో ఆర్డినేటర్ వెంకట్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచుపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, ఏహెచ్‌టీయూ ఎస్సై వి.శ్రీనివాసరావు, షీటీమ్ ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు ఇప్పటినుంచే శిక్షణ అవసరమని, పిల్లల్లో నైతిక విలువలు పెంపొందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం ప్రశంసనీయమన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరన్న, డీన్ కవితా జ్యోతి, కానిస్టేబుళ్లు రాంబాబు, మల్లికమ్మ, చక్రధర్, హెడ్‌సీ నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

జూలూరుపాడు, నవంబర్ 7 : మండలంలోని జూలురుపాడు కాంప్లెక్స్ పరిధి కోయ కాలనీ, జూలూరుపాడు, వినోభానగర్, అనంతారం, గాంధీనగర్, వెంగన్నపాలెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ లక్ష్మీ నరసయ్య మంగళవారం పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బోధించిన సిలబస్ నుంచి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.

త్రివేణిలో జాతీయ సైన్స్ డే

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 7 : లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. నోబెల్ గ్రహీత, భారతరత్న, భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గొల్లపూడి జగదీశ్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వైవీ సురేశ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో ప్రశ్నపత్రాలు విడుదల

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 7 : జనవిజ్ఞాన వేదిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రగతికి తొలిమెట్లు ప్రశ్న వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ కుమారస్వామి, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శారద, చుంచుపల్లి హైస్కూల్ హెచ్ఎం వసంతలక్ష్మి చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు, కస్తూరి, వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, సుబ్బారావు పాల్గొన్నారు.

రెండు నామినేషన్లు దాఖలు

భద్రాచలం, నవంబర్ 7 : భద్రాచలంలో మంగళవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. భద్రాచలం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మంగీలాల్‌కు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న మర్మం తిరుపతమ్మ, ధర్మసమాజ్ పార్టీ తరపున పోటీ చేస్తున్న రవ్వా భద్రమ్మ నామినేషన్లను సమర్పించారు. ఈ నెల 10వరకు నామినేషన్లు సమర్పించేందుకు గడువు ఉంది. మరో రెండు రోజుల్లో మరికొన్ని నామినేషన్లు రానున్నట్లు ఆర్డీవో కార్యాలయ అధికారులు తెలిపారు.

కరాటేలో జిల్లా క్రీడాకారులకు పతకాలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 : ఖమ్మంలో ఈ నెల 5వ తేదీన జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన పలువురు పతకాలు సాధించారు. కటాస్ విభాగంలో వివిధ కేటగిరిల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. ఎంఏ సనా(బంగారు పతకం), ఎంఏ అయాన్(బంగారు పతకం), కే.లికిత్(బంగారు పతకం), సీహెచ్ విజయ్(బంగారు పతకం), ఎల్. హర్షిత్(వెండి పతకం), సీహెచ్ అజయ్(వెండి పతకం) సాధించి చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. సినీ హీరో, సీనియర్ కరాటే మాస్టర్ సుమన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. కోచ్ పెద్దపాటి నిహారిక, క్రీడాకారులను జిల్లా కుంగ్‌ఫూ, కరాటే అకాడమీ చైర్మన్ కాశీహుస్సేన్, ఆదినారాయణ, ఇనిగాల మొగిలి, మాస్టర్లు అభినందించారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న సుమన్

నామినేషన్ల స్వీకరణ సజావుగా జరగాలి

కలెక్టర్ ప్రియాంక ఆల

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ వినీత్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 : నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం 117 కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రక్రియను సీసీ కెమెరాలో నమోదు చేయాలన్నారు. ఆమె వెంట డీఎస్పీ రెహమాన్, కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్లు ఉన్నారు.

ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 7: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నామినేషన్స్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా ఈవీఎం యంత్రాలను సర్దుబాటు చేయాలన్నారు. ఎన్నికల నిబంధనలు అమలు చేయాలన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎన్నికల విభాగ తహసీల్దార్ దారా ప్రసాద్, డీటీ రంగాప్రసాద్ పాల్గొన్నారు.

వాడుకలోకి సులభ్ కాంప్లెక్స్

రామవరం, నవంబర్ 7 : రుద్రంపూర్ మార్కెట్ కాంప్లెక్స్‌లో సింగరేణి యాజమాన్యం నిర్మించిన సులభ్‌కాంప్లెక్స్ తిరిగి వాడుకలోకి వచ్చింది. గత కొన్నిరోజులుగా నిరుపయోగంగా ఉన్న సులభ్‌కాంప్లెక్స్ గురించి స్థానిక షాపుల యాజమానులు, ప్రజలు సివిల్ అధికారులకు విన్నవించడంతో వారు వెంటనే స్పందించారు. సివిల్ ఏజీఎం రామకృష్ణ ఆదేశాలతో మంగళవారం సులభ్ కాంప్లెక్స్ చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి ఫినాయిల్‌తో శుభ్రం చేయించి వాడుకలోకి తీసుకొచ్చారు. దీంతో షాపుల యజమానులు, ప్రజలు ఏరియా జీఎం శాలెంరాజు, సివిల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

10 లీటర్ల సారా స్వాధీనం

పర్ణశాల, నవంబర్ 7 : మండలంలోని దబ్బనూతల గ్రామశివారులో పోలీసులు 10లీటర్ల నాటుసారాను మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. హెడ్‌కానిస్టేబుల్ కృష్ణయ్య సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్‌పై వస్తున్న వ్యక్తి వద్ద సారాను గుర్తించారు. అతడిని విచారించగా తాటివారిగూడేనికి చెందిన తుర్రం చిన్నాబ్బి అని పేర్కొన్నాడు. బైక్‌ను స్వాధీనం చేసుకొని చిన్నాబ్బిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేశవరావు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

DISTRIBUTORS WANTED

★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.

NT-320905-All

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్లు సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

డాక్యుమెంట్ పోయినవి

ఈశ్వరప్రగడ రంగనాథ్, S/o. హరిబాబు, నివాసం : డోర్ నెం. 10-5-64/1, మామిళ్ళగూడెం, ఖమ్మం అను నేను శ్రీశ్రీశ్రీ హోటల్ బైపాస్ రోడ్ నుండి మా ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యములో మా ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ (డాక్యుమెంట్ నెం. 2361/1980), పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
Cell: 9949911636

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616